## పారిశుధ్యంపై మున్సిపల్ అధికారుల ప్రత్యేక దృష్టి


క్లీన్‌చేస్తున్న మున్సిపల్ అధికారులు

**ఇబ్రహీంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించారు. బుధవారం వార్తదిన **వార్తకు స్పందన** పత్రికలో ప్రచురితమైన పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వీర్యం అనే కథ నానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపాలిటీలో పారిశుధ్యంపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌ను ముమ్మరం చేశారు. మున్సిపాలిటీలో గురువారం నాటికి పదివార్డుల్లో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ ఇప్పటికే పూర్తయినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## కడుపు నొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

**మొయినాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** మండలంలోని కేతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వివాహిత గత కొంతకాలంగా గడుపునొప్పితో బాధపడుతూ ఆ బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కేతిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన అంజలి (37)కు భర్త యాదయ్య, ఒక కుమార్తె ఉన్నారు. ఈమె గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఈ నెల 12 మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆమెకు విపరీతమైన కడుపునొప్పి రావడంతో అది భరించలేక గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే ఆమెను చికిత్స కోసం దగ్గరలోని భాస్కర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి ఇంకా మెరుగైన చికిత్స కోసం శంషాబాద్‌లోని ట్రైడెంట్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 2.30కి చనిపోయింది. మృతురాలి అన్నయ్య కంది విజయ్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

## వేసవి కాలంలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్

**కొడంగల్, మార్చి 14ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల్లో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ ఉషశ్రీ, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, ఎంఈఓ రాంరెడ్డి, మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వర్‌రావు, డీఈ శశాంక్, డీటీ సురేష్ తదితరులు హజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధిహమీ పనులపై పలు సూచనలు చేశారు.

## నేడు చేవెళ్లకు మంద కృష్ణమాదిగ రాక

**చేవెళ్ల, మార్చి 14 ప్రభాతవార్త :** నేడు చేవెళ్లకు మంద కృష్ణమాదిగ రానున్నారని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీన్‌కుమార్ మాదిగ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ....నేడు చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. కావున వివిధ గ్రామాల, మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి సమావేశంను విజయవంతం చేయాలని కోరారు.

## భూగర్భ జలాలను పెంపొందించెందుకు వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

**కేంద్ర భూగర్భ జల బోర్డు రీజనల్ డైరెక్టర్ జి.క్రిష్ణమూర్తి**


మాట్లాడుతున్న జి.క్రిష్ణమూర్తి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 14, ప్రభాతవార్త:** భూగర్భ జలాలను పెంపొందించెందుకు వర్షపు నీటిని సంరక్షించుకోవాలని కేంద్ర భూగర్భజల బోర్డు రీజనల్ డైరెక్టర్ జి,క్రిష్ణమూర్తి అన్నారు. గురువారం కలెక్టరేట్ జిల్లా సమాఖ్య భవనంలో భూగర్భ జలాల సమస్యలు, నిర్వహణపైఉపాధిహమి క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజనల్ డైరెక్టర్ మాట్లాడుతూవర్షాల ప్రబావం వల్ల ఉపరితల జలం మానవ అవసరాలకు సరిపోవడంలేదని అన్నారు. ప్రతి నీటి బిందువును ఒడిసి పట్టెందుకు చెక్ డ్యామ్ నిర్మాణాలుపెద్ద మొత్తంలో చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. డిఆర్‌డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పీల్డ్ అసిస్టెంట్లు చురుగ్గా పాల్గొని భూగర్భజలాలను పెంపొందించేదుకు తగు కార్యాచరణను చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ ఉపాధిహమి పథకం కింద పెద్ద మొత్తంలో చెరువులు, కుంటల్లో వర్షపు నీరు వచ్చె విధంగా కాలువల ఏర్పాట్లకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జలాల శాస్త్రవేత్తలు రాణి, విఆర్. డాక్టర్ సుధీర్ కుమార్, టి, మాదవ్, అధర్వ పవర్ యాదయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పి కోటిరెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 14, ప్రభాతవార్త:** ఈ నెల 16న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినీయోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి కోటిరెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఎస్పి కోటిరెడ్డి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని అం దుకు కేసులలో రాజీ అవ్వాలనుకునేవారు ఈ నెల16న న్యా యశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌ను సద్వినీ యోగం చేసుకోవాలని అన్నారు. పోలీస్‌స్టేషన్‌లలో కేసులు ఉన్న వారు రాజీ కావాలంటే స్థానిక పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని ఎస్పి తెలిపారు.

## ప్రభుత్వభూమిలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

**-తహశీల్దార్, కమిషనర్‌లకు ఫిర్యాదు**

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్ట, కొండాపూర్‌లోని ప్రభుత్వభూమిలో అక్రమ కట్టడాలను నిలిపివేసి ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తోక రాజు గురువారం ఘట్‌కేసర్ తహశీల్దార్, మున్సి పల్ కమీషనర్‌లకు ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ సర్వే నంబర్ 543 లోని మైసమ్మగుట్ట ప్రభుత్వభూమి, కొండాపూర్ సర్వేనంబర్ 257లోని ప్రభుత్వభూమిలో ఏలాంటి అనుమతి, ఇళ్ల పట్టాలు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. స్థానిక కౌన్సిలర్లు నిర్మాణదారులకు సహకరించి కట్టడాలపై ప్రోత్సహించి ఇంటి నంబర్లు కూడా ఇప్పిస్తున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు జారీ చేసిన ఇంటి నంబర్ పన్నుల రశీదులను పరిశీలించి మున్సిపల్ కార్యాలయంలో రికార్డుల్లో లేని నకిలీ రశీదులను గుర్తించి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని తోక రాజుతో పాటు మధు, జగదీష్, రాజు తదితరులు కోరారు.

# ఎన్నికల నిర్వాహణలో అధికారులు బాధ్యతగా పనిచేయాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్


కలెక్టరేట్‌లో ఎన్నికల కమిటీల అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అధికారులు, సిబ్బంది



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 14, ప్రభాతవార్త**

రానున్న పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగ స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు బాధ్యతతో అధికారులు పనిచేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని హాల్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్స్‌సర్వేలెన్స్, వీడియో, వీవింగ్ సర్వేలెన్స్, ఎంసిసి బృందాలతో డిసిఓ రాజేందర్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ కేశురాం, జిల్లా మాస్టర్ ట్రైనర్ తిరుమలేశ్, ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ భానుప్రకాశ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి అంశాలపై అవగాహన కల్పించారు. అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలెన్స్, టీంల బాధ్యతలను తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగ వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు 24గం టలు పర్యవేక్షణలో ఉంటారని అన్నారు. అక్రమంగ డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వటం లాంటి వాటిని పకడ్బంధీగ నియంత్రించాలని ఆదేశించారు. ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చుల తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నియమా వళి పలు అంశాలపై అధికారులకు అవగాహన కల్పిం చారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందన్నారు. కోడ్ అమలులోకి రాగానే ఎన్నికల విధుల నిర్వాహణకు సిద్దంగ ఉండాలని అధికారులకు కలెక్టర్ గౌతమ్ సూచించారు.

ఎన్నికల ప్రవర్తన నియమా వళిని విధులు ఏర్పాట్లపై పలు విషయాలపై జిల్లా ట్రైనర్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో టీమ్‌ల అధికారులు, వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ధరణి కమిటీ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు సునీల్, మరి కొందరు, పలువురు, తహసీల్దార్ యాదగిరిరెడ్డి

## శామీర్‌పేట మండలాన్ని సందర్శించిన ధరణి కమిట

### బొమ్మరాసిపేట్‌లో రైతులతో ఆరా..పరిశీలన

**శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండలాన్ని ధరణి కమిటీ సందర్శించింది. గురువారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామాన్ని కమిటీ సందర్శించి క్షేత్రస్థాయిలో పర్యటించి ధరణితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను కలిసి భూ సమస్యలను కమిటీ చైర్మన్, సభ్యులు తెలుసుకున్నారు. ధరణి వ్యవస్థ రైతులకు అన్యాయం చేసిందని మా భూములపై మాకు హక్కులు లేకుండ ధరణి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ధరణి కమిటీ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణితో సామాన్య రైతులను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. భూకుంభకోణాలకు పాల్పడే విధంగ ధరణి వ్యవస్థను మార్చారని అన్నారు. బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు ధరణితో మోసపోయిన రైతులను కలిసి భూసమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ధరణిలో సాంకేతికలోపాలను అడ్డం పెట్టుకుని బొమ్మరాసిపేట్ గ్రామ రైతులను ఇబ్బందులకు గురిచేశారని, ధరణి పోర్టల్ వ్యవస్థ తీరుపై రైతులకు న్యాయం చేసే విధంగ ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతానని కమిటీ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. బొమ్మరాసిపేట్‌లోని సర్వేనెంబర్లు 323నుంచి 409వరకు ఉన్న వివాదస్పద భూములను కమిటీ సభ్యులు పరిశీలించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగ బొమ్మరాసిపేట్ గ్రామ రైతుల సమస్యలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లటం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు ఉన్న భూమిపై హక్కులు కల్పించాలని సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారని ధరణిని సరిచేయటానికి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కోదండరెడ్డి స్పష్టం చేశారు. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి బొమ్మరాసిపేట్ రైతుల భూములు బ్లాక్ లీస్ట్‌లో ఉన్నవి, ఇబ్బందులుగ ఉన్న వాటి గురించి, సర్వే నెంబర్లు గురించి తహసీల్దార్ యాదగిరిరెడ్డి నుంచి చైర్మన్ కోదండరెడ్డి, న్యాయసలహాదారు సభ్యులు సునీల్, రిటైర్డ్ ఐఎఎస్ రేమండ్ పీటర్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్ వారు సందర్శించి వివరాలు తీసుకున్నారు. ప్రభుత్వం ధరణి పోర్టల్ వ్యవస్థపై అధ్యయనం చేయటానికి ప్రభుత్వం కమిటీ వేసిందని సరిచేయటానికే అభిప్రాయసేకరణలు కొనసాగుతున్నట్లు చైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తే సుప్రీం : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

- సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని గ్యారెంటీలు అమలు
- నాడు ఫామ్ హౌస్ సీఎం కేసిఆర్.. నేడు ప్రజాపాలన సీఎం రేవంత్

చేవెళ్ల ఎంపీ సీటును హస్తమే కైవసం చేసుకుంటుంది


సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, మార్చి 14 ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఇచ్చిన హామీలను, పథకాలను వెంటనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పాలనలో అవినీతి విచ్చలవిడిగా జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమంత్రి అధికారులు, కార్యకర్తలు ఉన్నారని కేఎల్ఆర్ తెలిపారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలు తీర్చాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. అనంతరం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత నాది అని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం మహేశ్వరం మండల నాయకులు, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్‌లైన్‌కు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవు


మేడ్చల్ మున్సిపాలిటీలో తనిఖీలు నిర్వహించిన కమిషనర్ నాగిరెడ్డి

**మేడ్చల్, మార్చి 14, ప్రభాతవార్త :** మంచి నీటి పైప్‌లైన్ నల్లాకు మోటర్లు బిగించి నీటిని తోడితే చట్టరీత్యా చర్యలు తప్పవని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని వెంకటరామయ్య కాలనీ, ఎల్‌బీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, టీచర్స్ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలో సిబ్బందితో కలిసి నీటి సరఫరాపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా పైప్‌లైన్‌కు బిగించిన ఎనిమిది మోటార్లను జప్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడుతున్నందున ఎవరు కూడ పైప్‌లైన్‌కు మోటార్లు బిగించకూడదని సూచించాడు. మోటార్లు బిగిస్తే ఇతరులకు నీటి సరఫరా అందక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నాడు. మోటార్లు బిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీలో ఎండుతున్న మొక్కలు

### నీరుగారుతున్న లక్ష్యం

**ధారూర్, మార్చి 14 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో చేపట్టిన హరితహారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నర్సరీలలో మొక్కల పెంపకం అధ్వానంగా మారింది. ప్రస్తుతం ఎండ తీవ్రత కారణంగా మొక్కలు ఎండిపోతున్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతు న్నారు. నర్సరీలలో మొక్కల పెంపకానికి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా నిర్వహణ సక్రమంగా లేక మొక్కలు ఎండిపోతున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరవేరపోవడమేకాకుండా ప్రజాధనం వృధా అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీ ఏర్పాటు చేసి వాటిలో 5000 వేల మొక్కలు పెంచాలని సూచించారు. వాటి నిర్వాణ కోసం 50 నుంచి లక్షవరకు ఖర్చు చేస్తున్నారు. ఇలా అయితే హరితహారం కార్యక్రమం లక్ష్యం చేరేనా అంటూ పలువురు వాపోతున్నారు. మరోవైపు క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. అయితే మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామ నర్సరీలో మొక్కలు ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. నర్సి రీలో సమయానికి నీరు అందించకపోవడం వల్ల మొక్కలు వాడిపోతున్నా యని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు నర్సరీలను పరిశీలించి మొక్కల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


ధారూర్ స్టేషన్ నర్సరీలో ఎండిపోతున్న మొక్కలు

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం

**మండల పంచాయతీ అధికారి షఫి ఉల్లాఖాన్**

నర్సరీలో పెంచుతున్న మొక్కలను సంరక్షించాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని అలా ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుని నర్సిరీలో మొక్కలు సక్రమంగా ఎదిగేలా చేస్తాం.

## బీఎస్పీ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన ఇంచార్జ్ నర్మద

**కొడంగల్, మార్చి 14ప్రభాతవార్త** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను కొడంగల్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ నర్మద కిష్టప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైద్రాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని గ్రామ గ్రామానికి తీసుకువెళ్ళి మరింత బలోపేతం చేయాలని, అదేవిధంగా ప్రజాసమస్యలపై పోరాడాలని సూచించినట్లు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్మద కిష్టప్ప తెలిపారు.


బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడినికి సన్మానిస్తున్న పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్

# పెండింగ్ ఫైళ్ళను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**


ఫైళ్ళను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**పెద్దేముల్, మార్చి 14, ప్రభాతవార్త:** దరణిలో ఉన్న పెండింగ్ ఫైళ్ళను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం పెద్దేముల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిపలు రికార్డులను, ఫైళ్ళను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ దరణి లో ఉన్న భూ సమస్యలను పకడ్బందిగావిచారించి పరిష్కరించాలని తహసిల్దార్ కిషన్‌కు ఆదేశించారు, ధరణిలో వచ్చిన పిర్యాదులను పరిశీలించి ఈ నెల 17 వరకు వాటి పరిష్కారానికిచర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వె పిటిషన్లను దశల వారిగా నిర్ణిత సమయంలో సర్వే పూర్తి దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. దరణిలోఉన్న అన్ని రకాల సమస్యలను మోకా పంచనామ నిర్వహించి కబ్జాల్లో ఉంటున్న వాటిని పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఆయా గ్రామాలనుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ మహేష్, మండల ఆర్ఐ రాజురెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అవినాష్, కంప్యూటర్ ఆపరేటర్ బసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి శారీరక దృఢతానికి క్రీడలు దోహదం

**కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి**



బేగంపేట మార్చి 14 ప్రభాతవార్త : మానసిక ఉల్లాసానికి శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ జింఖానా గార్డెన్స్ లో అటల్ బిహారీ వాజ్‌పేయి (9ఏబీవీ) ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన మహిళా క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసానికి , ధృడత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఖేలో ఇండియా జీతో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించి కాసేపు క్రీడాకారుల ఆటలను తిలకించారు. ఈసందర్భంగా ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి వెంట సికింద్రాబాద్ మహంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బీజేపీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చింతల్ డివిజన్‌లో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి సత్వరం చర్యలు



కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంతరెడ్డిని కలిసి చింతల్ డివిజన్ సమస్యలను తెలిపిన స్థానిక కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి తదితరులు

**కొలను హనుమంతరెడ్డి**

కుత్బుల్లాపూర్, మార్చి14 ప్రభాతవార్త: చింతల్ డివిజన్ పరిధిలో శిధిలావస్థల కు చేరుకున్న సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి తక్షణం చర్యలు చేపట్టడంతో పాటు స్థానికంగా నిర్లక్ష్యానికి గురైన అభి వృద్ధి పనులకు శ్రీకారం చుట్టేం దుకు గాజులరామారం సర్కిల్ అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కుత్బు ల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంతరెడ్డి అధికారులకు సూచించారు. చింతల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున గురువారం కొలను హనుమం తరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించి సత్కరించారు. ఈసందర్భంగా స్థానికంగా స్మశానవాటిక నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని, సిమెంట్‌రోడ్ల పరిస్థితి అధ్వన్నంగా వుందని తెలిపారు. రేషన్ కార్డులు, వృధ్యాప్య పింఛన్లవంటి అనేక సమస్యలపై తక్షణం చర్యలు చేప ట్టాలని బాల్‌రెడ్డి మిత్ర బృందం రోహిత్, పాండు, అభిషేక్‌రెడ్డి, రాజులు విజ్ఞప్తిచేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలను హనుమంతరెడ్డి నాయకత్వంలో చింతల్‌డివిజన్ సమస్య లు పరిష్కారమయ్యే వరకునిరంతరం కృషిచేస్తామని బాల్‌రెడ్డి అన్నారు.

## ఒయూ అభివృద్ధికి వారధి.. ఒయూ ఫౌండేషన్ భవన్‌కు భూమి పూజ



తార్నాక, మార్చి 14 ప్రభాతవార్త : ఉస్మానియా ఫౌండేషన్ భవన నిర్మాణానికి గురువారం ఒ.యూలో భూమి పూజ కార్యక్రమాన్ని ఒ.యూ వైస్ చాన్సలర్ ప్రొ. రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ యునివర్సిటీ సర్వతో ముఖాభివృద్ధి చెందే లక్ష్యంతో ఫౌండేషన్ పనిచేయనుందన్నారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, విశ్వవిద్యాలయం మధ్య ఫౌండేషన్ వారధిగా నిలుస్తుందన్నారు. ఒ.యూ అభివృద్ధికి తమ సహకారం అందించేందుకు ఒక వేదిక ఉంటే బాగుంటుందని పూర్వ విద్యార్థులు చాలా కాలం నుంచి కొరుతున్నారని ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఎట్టకేలకు ఫౌండేషన్ నిర్మాణం కార్యరూపం దాల్చడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఒ.యూ ఫౌండేషన్ డైరెక్టర్లు డా. గన్నవరపు శ్రీనివాస రాజు, డా.దేవరం కొండ విజయ్ కుమార్, వారాల భాను ప్రకాష్, ఆవుల భాస్కర్ రెడ్డి, ఒ.యూ సీఏబీ డైరెక్టర్ ప్రొ.పి. రాజశేకర్, ప్రొ.గడ్డం మల్లేశం పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ అసెంబ్లీ అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరు

**ఆదం సంతోష్**



కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి, రూ.5 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ తెలిపారు. గురువారం తుకారాంగేట్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సికింద్రాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు అయన తెలిపారు. ఒక్కొక్క డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.అనీల్ కుమార్, గంట రాజు సాగర్ అమర్‌నాథ్ గౌడ్, శిల్పాచారి, గుంటి క్రిష్ణ, షకీల్ ఖాన్, శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఆధ్యాత్మిక మహోత్సవానికి హాజరైన ప్రజలు, (ఇన్‌సెట్‌లో పాటలు పాడుతున్న గాయకుడు శంకర్ మహదేవన్

## చిన్నచిత్రాలకు మా మద్దతు ఉంటుంది

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



మంత్రి వెంకట్‌రెడ్డితో సినీచిత్ర బృందం

హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త: చిన్నచిత్రాలకు ప్రభుత్వం మద్దతు ఎప్పుడూ ఉంటుందని, చిన్నచిత్రాల వల్ల కూడా సినీఇండస్ట్రీకి ఎంతో మేలు జరుగుతుందని అలాంటివారికి తాను అండగా ఉంటానని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నేపథ్యంగా దర్శకుడు ప్రణీత్ ,నిర్మాతలు సంపత్‌మాక, విజయ్‌శేఖర్‌లు పాతంగ్ అనే సినిమాను రూపొందించారు. ఇందులో భాగంగా కొద్దిరోజుల క్రితం "హే హాలో నమస్తే "అనేపాటను విడుదల చేశారు. పాటకు యూట్యూబ్‌లో మిలియన్ల కొద్ది వ్యూస్ రావడంతో మంత్రి ఈచిత్ర బృందాన్ని బంజారాహిల్స్‌లోని తన నివాసానికి పిలిచి అభినందించారు. ఈసందర్భంగా ఈసినిమా నేపథ్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చిన్నసినిమాల వల్ల ఎంతోమంది ఆర్టిస్టులు, టెక్నిషియన్లకు ఉపాధి లభిస్తుందని అందువల్ల చిన్న సినిమాలకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వం తరపున తాము అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో హీరో హీరోయిన్లు వంశీ పుజిత్, ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్, నాని బండ్రెడ్డి, నిఖిల్, రమేష్ మట్టా, రాజేందర్ యాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీలను ముందుకు తీసుకెళ్తున్నారు

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలు అమలుతోపాటు అభివృద్ధి రథాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విజయవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారని ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందరోజుల పాలనలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని సమానత్వ పథంలో నడిపిస్తూ ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే దిశలో ఉన్నారని స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ**



విక్టోరియా గంజ్‌లో ప్రజల నుంచి సమస్యలు తెల్సుకుంటున్న సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి డా.కోట నీలిమ

బేగంపేట మార్చి 14,ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బస్తీలలో మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ అన్నారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ విక్టోరియా రాణి గంజ్ లో ప్రజా సమస్యలను కోట నీలిమ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రశిడెంట్ త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, మెంబర్లు మల్లేష్, హేమంత్ సింగ్, డా, శివకుమార్, శివ, లావణ్య, చంద్రశేఖర్, కుమార్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి



ఎర్రగడ్డ శాంతి సంఘం ఆధ్వర్యంలో సనత్‌నగర్ సిఐ పూర్వారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన సంఘం నేతలు

యూసుఫ్‌గూడ, మార్చి 14, ప్రభాతవార్త : పండుగ పర్వదినాలను శాంతి యుతంగా జరుపుకోవడం లో ప్రజలు పోలీసులకు సహకరించాలని సనత్‌నగర్ సిఐ పూర్వారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ శాంతి సంఘం అధ్యక్షులు గంటా మల్లేష్ ఆధ్వర్యంలో నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన సిఐ పూర్వారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. వారితో పాటు ఎస్సైలు క్రిష్ణగౌడ్, హరీష్, సుశీలలను సత్కరిం చారు. ఈకార్యక్రమంలో శాంతి సంఘం ఉపాధ్యక్షులు మహ్మద్ సర్దార్, నర్సింగరావు, రవిందర్, కథలయ్య, ధనరాజ్ పాల్గొన్నారు.

## ప్రవీణ్‌కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న సైదులు మహారాజ్

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారధన్ మహారాజ్‌పై రెండు రోజుల క్రితం బిఎస్‌పి నేత అర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఒక టివి ఇంటర్వ్యూలో చేసిన వ్యక్తి గత విమర్శలను తక్షణమే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ హైదరాబాద్ కమిటి డిమాండ్ చేసింది. నాలుగు రోజుల్లో ప్రవీణ్‌కుమార్ క్షమాపణ చెప్పకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొన వలసి వస్తుందని కమిటి హెచ్చరించింది. గురువారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ జిల్లా కమిటి అధ్యక్షుడు ఎం.సైదులు మహారాజ్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు జి.క్రిష్ణమహారాజ్, కో-కన్వీనర్ పి.నర్సింగ్ మహారాజ్ తదితరులు మాట్లాడుతూ బిఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ కాన్షిరామ్ అశయాల కోసం ఆనేక మంది యువకులను రాజకీయాల వైపు, పార్టీ కార్యకర్తలను అర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మూర్ఖులు, రోబోలు, సైకలు అని నిశితంగా విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో పారీ నాయకులు కె.శివరామ్‌మహారాజ్, సంతోష్‌మహారాజ్, హర్షవర్ధన్, హనుంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సర్వతోముఖాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర మహోన్నతమైనది

**తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న వకుళాభరణం, దైవజ్ఞశర్మ

రవీంద్రభారతి, మార్చి 14 ప్రభాతవార్త : ప్రపంచంలో మానవుల మనుగడకు విద్య ఎంతో అవసరమని, ఒక దేశం నర్వతోముఖాభివృద్ధి చెందాలంటే విద్య, విద్యార్థుల పాత్ర ఎనలేనిది, ప్రాముఖ్యతను సంతరించుకున్న మహోన్నతమైన శక్తి అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అలాంటి యోగ్యత, ఆర్థికంగా బలహీనంగా ఉన్న విద్యార్థులకు తామున్నామంటూ అన్నివిధాలా సహాయపడుతూ ఆపన్నహస్తం అందిస్తున్న శ్రీసాయి చంద్రద్ర ఎడ్యుకేషనల్, కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ వారు అభినందనీయులని నిర్వాహకులను ప్రశంసించారు. ఈ సంస్థల ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు విశిష్ట అతిథులు పి.వి.ప్రభాకర్, దైవజ్ఞశర్మ, ఎం.చంద్రశేఖర్, అద్దంకి దయాకర్, సంస్థ అధ్యక్షుడు మాదారి తిరుపతి, లయన్ కుసుమ భోగరాజు, నాని, ప్రదీప్ తో కలిసి వికలాంగులకు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీచేశారు.

## మాదిగ, మాదిగ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి (టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ**



ప్రసంగిస్తున్న తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి(టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి(టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ పిలుపు నిచ్చారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గారె వెంకటేశ్ మాదిగ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలు చాలా ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను గుర్తించి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని, మాదిగ, మాదిగ ఉపకులాల కార్పొరేషన్‌లకు సంవత్సరానికి రూ.30వేల కోట్ల నిధులను మంజూరు చేసి ఈ వర్గాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంచందర, మహిళా అధ్యక్షురాలు బొర్రా సంపూర్ణ, ఉపాధ్యక్షుడు సెవెల లక్ష్మణ్, మహిళాకోఆర్డినేటర్ మేకల అనిత, తార, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## 150 గంజాయి చాకెట్ల స్వాధీనం

కుత్బుల్లాపూర్, మార్చి 14 ప్రభాతవార్త: జీడిమెట్ల పారిశ్రామికవాడలో కార్మికుల బలహీతే లక్ష్యంగా గతకొంతకాలంగా కొనసాగుతున్న గంజాయి చాక్లెట్ల సరఫరాకు పోలీసులు కళ్ళెం వేసారు. జీడిమెట్ల పారిశ్రామ ఇకవాడ సమీపంలోని రామిరెడ్డినగర్ కార్మికవాడ ను ఆసరాగా చేసుకున్న బిహర్ ముఠా గతకొంత కాలంగా గుట్టుచప్పుడు కాకుండా గంజాయి చాక్లెట్ల సరఫరాను కొనసాగి స్తుంది. విషయం తెలిసిన స్పెషల్ ఆపరేషన్‌టీమ్ (ఎస్ఓటి) పోలీసులు గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న కిరాణ దుకాణ దారుడు బిహార్‌కు శివకుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా రూ.లు. 11,500 విలువగల 150 గంజాయి చాక్లెట్లను జీడిమెట్ల పారిశ్రామి కవాడకు చెందిన ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వలస కూలీలకు విక్రయిస్తు న్నట్లు పోలీసులు గుర్తించారు. దీనివెనక ఎవరెవరు ఉన్నారనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సేవా గుణం చాటుకుంటున్నారు

యూసుఫ్‌గూడ, మార్చి 14, ప్రభాతవార్త : రంజాన్‌మాసం పురస్కరించుకుని ప్రతి రోజు వందలాదిమందికి సహేర్(ఉపవాస దీక్షలో ఉన్నవారికి భోజనం) చేయిస్తూ తన సేవాగుణం చాటుకుంటున్నారు. ఇదే విధంగా గత ఎనిమిది ఏళ్లుగా సహేర్ కార్యక్రమం కొనసాగిస్తూ ఈసంవత్సరం కూడా గ్రేటర్‌మాజీ ఉపమేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ నిర్వహిస్తున్నారు. రంజాన్ మాసంలో ఉదయాన్నే సహేర్ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉపవాస దీక్షలో ఉన్న ముస్లీం సోదరులందరికి భోజనం అందిస్తున్నారు. తానే స్వయంగా వారికి వడ్డిస్తుంటారు. ఇళ్ళల్లో ఉండి ఉపవాస దీక్షలు చేసే ముస్లిం మహిళల కోసం ప్రత్యేకంగా ఆయన భోజనం అందించడం విశేషం ప్రజలకు తనవంతుగా సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు.

## రామంజనేయ స్వామి దేవస్థానంలో హుండి లెక్కింపు

యూసుఫ్‌గూడ, మార్చి 14, ప్రభాతవార్త : వెంగళరావునగర్ శ్రీరామంజనేయ స్వామి దేవస్థానంలో హుండి లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రెండు నెలలకు గాను రూ.98,502లు ఉన్నాయి. ఈసందర్భంగా హుండి లెక్కింపులో ఈవో సత్యానారాయణ నాయుడు ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, అర్చకులు వెంకటరత్నం, అంబాప్రసాద్‌తో పాటు భక్తులు లక్ష్మీపతి, రామారావు, కళ్యాణ్‌సింగ్, మధుకర్, క్రిష్ణశాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ప్రోత్సాహం అందించాలి



మధురానగర్ సాగిరామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్‌లో శ్రీనిధి కిడ్స్‌క్యాసిల్స్ గ్రాడ్యువేషన్ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

యూసుఫ్‌గూడ, మార్చి 14, ప్రభాతవార్త : చిన్ననాటినుంచే విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తగిన విధంగా ప్రోత్సాహం అందించాలని జవహర్‌నగర్ శ్రీనిధి కిడ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. గురువారం జవహర్‌నగర్‌కు చెందిన శ్రీనిధి కిడ్స్‌క్యాసిల్స్ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ డే వేడుకలను మధురానగర్ సాగిరామకృష్ణమరాజు కమ్యూనిటీహాల్‌లో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, సుకుమార్, ప్రిన్సిపల్ గీత, వైస్ ప్రిన్సిపల్ విమల, రాజేశ్వరి, కోఆర్డినేటర్ సాయిరాం, భార్గవి, పద్మజ, సంధ్యలతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఎకనామిక్ విభాగం అవగాహన ఒప్పందం

చిక్కడపల్లి, మార్చి 14 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్, ఎకనామిక్ విభాగం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల కామర్స్, ఎకనామిక్ విభాగం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం కళాశాల విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందించే సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, గెస్ట్ లెక్చర్స్, ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్ సెషన్స్‌కు ఉస్మానియా విశ్వవిద్యా లయం కామర్స్, ఎకనామిక్ విభాగం సహాయ సహకారాలను అందించేందుకు అవగాహన కుదుర్చుకుంది.

## కుత్బుల్లాపూర్ నుంచి 19మంది

**క్రీడాకారులు అర్హత సాధించడం సంతోషం: ఎమ్మెల్యే వివేకానంద**



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

పేట్‌బషీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త: జాతీయస్థాయి ల్యాక్రోసీ ఛాంపియన్షిప్‌కు కుత్బుల్లాపూర్ నుంచి 19మంది క్రీడాకారులు అర్హత సాధించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద షాపూర్ నగర్ క్యాపిటల్ డిగ్రీ, పీజీ కాలేజ్ ఛైర్మన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన సుమారు 19మంది విద్యార్థులు ఎమ్మెల్యే కెపి వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో తెలంగాణ ల్యాక్రోసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి రాష్ట్రీయ స్థాయి ల్యాక్రోసీ వర్క్ షాప్ అండ్ శిక్షణ కార్యక్రమం ల్యాక్రోసీ ఆట విధానాన్ని ఎమ్మెల్యేకు తెలియజేసి, ల్యాక్రోసీ క్రీడను ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా రా ష్ట్రస్థాయి పోటీలలో అర్హత సాధించి, జాతీయస్థాయికి అర్హత సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు.

## సెల్‌ఫోన్ కోసం హత్యచేసిన నిందితుల రిమాండ్



హత్యకేసు వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ గిరిధర్, ఏసీపీ జయపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు అనుదీప్, రమేష్ గౌడ్

సికింద్రాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తిని హత్యకేసులో నిందితులను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకొని 5 మంది నిందితులను పట్టుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ రావుగ గిరిధర్, ఏసీపీ జయపాల్‌రెడ్డి, చిలకలగూడ సీఐ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్‌లు తెలిపిన వివరాల ప్రకారం వారాసిగూడలోని మహ్మద్‌గూడకు చెందిన లక్ష్మణ్ కుమారుడు నామాలగుండులోని రామ్‌చరణ్ బ్యాండ్‌లో పని చేసే సంకు రాహుల్ (19), ఫ్రైడే మార్కెట్ శ్రీనివాస్‌నగర్ తరుణి సూపర్ మార్కెట్ వద్ద నివాసం ఉండే జైసింహ కుమారుడు కపరి సూరజ్ కుమార్ (21), దుద్‌బావి చిలకలగూడ నివాసి మదన్‌కుమార్ కుమారుడు ఫ్లవర్ డెకరేషన్ చేసే మదన రవితేజ (19), చింతబావి, చిలకలగూడలోని నివాసం ఉండే యెంకిగారి చెన్నయ్య కుమారుడు డీజే ఆపరేటర్ అయిన లక్ష్మణ్ నారాయణ (19), మరో మైనర్ బాలుడు (17) నకర్నులు నంద్యాలకు చెందిన కంపరాజు అనిల్ కుమార్ గౌడ్ (24) చర్లపల్లిలోని ఓ ప్రైవేట్ ల్యాబ్‌లో పనిచేస్తూ సమీపంలోని హాస్టల్‌లో బస చేసేవాడు. ఈనెల 6వ తేదీ కర్నులులోని సొంతింటి నుంచి సికింద్రాబాద్‌కు రైలులో వస్తూ చిలకలగూడ చౌరస్తాకు సమీపంలో డోర్‌వద్ద నిలబడి ఫోన్ మాట్లాడుతున్నాడు. ఈ క్రమంలో పై నిందితుడు సంకు రాహుల్ కర్రతో కొట్టడంతో ఫోన్ కిందపడిపోయింది. ఫోన్‌కోసం కిందికి దిగి వారితో వాగ్వాదానికి దిగాడు. సంకు రాహుల్ తనవద్ద ఉన్న కత్తితో చాతిలో పొడవడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించగా హత్యకేసు వెలుగులోకి వచ్చింది.

## పొదుపు సంఘాల కమ్యూనిటీ ఆర్గనైజర్ అవినీతి దురుసు ప్రవర్తనపై ఆందోళన

**పాపాగౌడ్‌ను తొలగించాలని డిమాండ్**



గాజుల రామారం సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న మహిళా సమాఖ్య నాయకులు రమాదేవి, విజయలక్ష్మి, వివిధ మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు

కుత్బుల్లాపూర్, మార్చి14 ప్రభాతవార్త: గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పొదుపుసంఘాల విభాగం చింతల్ డివిజన్‌లో పనిచేస్తున్న కమ్యూనిటీ ఆర్గనైజర్ పై మహిళలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. గురువారం చింతల్ డివిజన్ పొదుపు సంఘాల కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపాగౌడ్‌కు వెంటనే తొలగించాలని డిమాండ్‌చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన స్ఫూర్తి మహిళా సమాఖ్య, సమతా మహిళా స్లమ్ సమాఖ్య, కీర్తి మహిళా స్లమ్ సమాఖ్య, సమతా మహిళా స్లమ్ సమాఖ్యలుకు చెందిన మహిళల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సమాఖ్యల నాయకులు మాట్లాడుతూ చింతల్ డివిజన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపాగౌడ్ మహిళల పట్ల అమర్యాదగా, అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు పనినిబట్టి రూలు.10వేల నుండి రు.లు.20వేలవరకు లంచం డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపిం చారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు, గాజులరామారం ఉపకమిషనర్‌లకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకా నందలకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఆందోళనలో మహిళా సమాఖ్య ప్రతినిధులు రమాదేవి, విజయలక్ష్మిలతో పాటు మహిళా సంఘాల అధ్యక్ష, క్యాదర్శులు పెద్దఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించారు.

## రసూల్‌పురా పోచమ్మ ఆలయం గల్లీలో రోడ్డుపైన ఇరువైపులా పార్కింగ్ చేసిన ఆటోలు

బేగంపేట, మార్చి 14 ప్రభాతవార్త: అసలే ఇరుకు గల్లీలు.ఒక ఆటో ఒక మినీ లారీ ఎదురెదురుగా వస్తే పట్టనంత సందులు.ఆ సందుల్లో ఉన్న చిన్న రోడ్లపైన రోడ్డుకు రెండు వైపులా ఆటోలు నిలిపి ఉంచుతుండటంతో పాదచారులు,స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ పరిస్థితి బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రసూల్‌పురా బస్తీల్లో నిత్యం కనిపిస్తుంది.దీంతో రోడ్డుకు రెండు వైపులా ఆటోలు పార్కింగ్ చేస్తుండటంతో ఆ మార్గంలో చెత్త నుతరలించేందుకు వచ్చే చెత్త ఆటోలు,మినీలారీలు,ఇతరత్రా వాహనాలు రాకపోకలు సాగించాలంటే చుక్కలు కనిపిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు.కొందరు డ్రైవర్లు రోడ్డుపైన ఆటోలను పార్కింగ్ చేసి వెళుతుండటంతో ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రోజు ఇదే విధమైన పరిస్థితులు ఉంటుండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు కొందరు తమ వాహనాలను కూడా రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండటంతో ఇబ్బందులు తీవ్ర మవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

**పోలీసులు నిఘా పెట్టాలి...** రసూల్‌పురా,అన్నానగర్ లలో చాలా ఇరుకు సందులుంటాయి.ఇలాంటి సందుల్లో రోడ్లు కూడా చిన్నగా ఉంటాయి.ఇలాంటి చోట ఉన్న రోడ్లపైన ఆటోలను నిర్లక్ష్యంగా పార్కింగ్ చేస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,తరచూ ఈ విషయాలపై బస్తీల్లో వివాదాలు సైతం తలెత్తుతున్నాయని వారు ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు నిఘా పెంచాలని,రోడ్లపై అక్రమంగా చేస్తున్న వాహనాల పార్కింగ్ ను లేకుండా చూడాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.ఇప్పటికైనా బేగంపేట పోలీసులు స్పందించాలని వారు కోరుతున్నారు.



సుల్తాన్‌పూర్ గ్రామం నుండి శ్రీశైలంకు పాదయాత్ర ౨ భయలు దేరిన మాజీ సర్పంచ్ నర్సిములు

## అభిమానుల సంకల్పం హర్షనీయం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం**

**బంట్వారం, మార్చి 14 (ప్రభాతవార్త) :** శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై మా కార్యకర్తలకున్న అభిమానం ఎంతో గొప్పదని, ఆయన గెలుపుకొరకు తీసుకున్న సంకల్పం ఎంతో హర్షించదగ్గదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ బర్కత్‌పల్లి నర్సిములు, వీరేషంలు తమ గ్రామం నుండి శ్రీశైలం వరకు పాద యాత్ర చేపట్టగా, ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో నర్సిములు కోరిక తీరిన నేపథ్యంలో ఈ పాద యాత్ర ౨ చేపట్టారన్నారు. మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు మన స్పీకర్ పై ఎంత అభిమానంతో ఉన్నారనేందుకు ఇది ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. మండల కార్యకర్తలు అభిమానంతో పాటు దృఢ సంకల్పం కలిగి ఉన్నార న్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి హరీశ్వర్‌రెడ్డి, నాయకులు శంకర్‌యాదవ్, భీంమ్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## బండోనిగూడలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్

**కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు**



కాంగ్రెస్‌పార్టీలో చేరిన బండోనిగూడ బిఆర్ఎస్ నాయకులు

**నందిగామ, మార్చి 14 (ప్రభాతవార్త) :** నందిగామ మండలంలో బండోనిగూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. గురువారం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో బిఆర్ఎస్‌నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీ లో చేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడ ఆంజనేయులు పసుల పాండు పనుల రాములు పట్నం రత్నం అచ్చిన శ్రీను పసుల ప్రభాకర్ పట్నం శ్రీకాంత్ పసుల కుమార్ కందాడ యాదయ్య బాగొల్ల బుచ్చయ్య జాలగూడెం సంజీవ ఇల్లటం సత్తయ్య టీచర్ పాండు జాలా గుడెం రోషమయ్య పట్నం బాలరాజ్ జాలగూడెం కుమార్ జాలగూడెం రాజు జట్లాశ్రీశైలం బక్కోళ్లయాదయ్య కూతురు పాండు జైమల్లేష్ బండ కుమార్ తదితరులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

## అధికారులు అందుబాటులో ఉండాలి




నీటి సరఫరాపై వివరణ ఇస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 14,(ప్రభాతవార్త):** ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగుతున్నందున్న సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సన్‌వల్లి యాదమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గ్రామాల్లో నీటిసమస్య ఉందని సభా దృష్టికి తీసుకువచ్చారు. నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. దీనికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు వీలైనంత త్వరలో నీటి సమస్య పరిష్కరిస్తామమని తెలిపారు. గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ తెలిపారు. ప్రజలు ఎవైన సమస్యలు చెబితే వీలైనంత త్వరగ పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు అధికారులు తమ శాఖల వారిగా నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, కో ఆప్షన్ మెంబర్ నర్సింగరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**చేవెళ్ల,మార్చి 14 ప్రభాతవార్త :** చేవెళ్ల మండలంలోని మల్లారెడ్డిగూడా రెవెన్యూ పరిధిలో మాముడాబా సమీపంలో షాద్‌నగర్ టూ చేవెళ్ల రోడ్డులో కార్‌బైక్‌ను ఢీకొట్టింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు షాబాద్ మండలంలోని బొబ్బిలిగామ గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ అతని భార్య నవనీత(35)బైక్ పై చేవెళ్లకు వస్తుండగా ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న అతను పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : వంశీచందర్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 154(ప్రభాతవార్త):** వచ్చే ఎన్నికలలో ఓటర్లు ఆధరించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండంలోని లచ్చంపేట గ్రామం నుంచి చౌదరిగూడ మీదుగా గాలిగూడ వరకు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి బైక్‌ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయమంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజి జడ్పిటీసి శ్యాంసుండ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, అన్వర్, వేణు. దీక్షిత్,గోపాల్, మల్లేష్ పాల్గొన్నారు.

## బిజెపికి మాజీ మండల అధ్యక్షుడు రాజీనామా

**కేశంపేట, మార్చి 154(ప్రభాతవార్త):** కేశంపేట బిజెపి మాజీ మండల అధ్యక్షుడు పల్లె అంజయ్య బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే మన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అనంతరం ఏ పార్టీలో చేరేది మీడియా ద్వారా తెలియజేస్తామని ఆయన తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఫైముదా**



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఫైముదా

**చేవెళ్ల,మార్చి 14 ప్రభాతవార్త :** మహిళలు రాజకీయ,ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఫైముదా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ ఫేస్ టూలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాఉ వడ్ల మంజుల అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైముదా హాజరై ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ...జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు వ్యక్తిగతస్వేచ్ఛ లేకుండా పోతున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు వచ్చినా నేటికి సమాజంలో మహిళలకు గౌరవం దక్కగపోగా లైంగిక వేధింపులు వరకట్న చావులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలందరూ చైతన్యవంతులు కావాలని తెలిపారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలను మహిళలే ధైర్యంగా ఉండి పరిష్కరించుకోవాలని ఆడపిల్లల అందరూ కూడా ఉన్నతమైన చదువులు చదుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈరోజు ఉన్న ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం 33శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు లలిత, అనురాధ, యాదమ్మ, జయమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, ఎఐసిటీయూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి,సహాయ కార్యదర్శి ఎండి. మక్బుల్, జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, యాదగిరి, వెంకటమ్మ, సుగుణమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.



అనంతరెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు

## భారీగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. భారీగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలకు ఆపార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత వంద రోజులుగా ప్రజలకు సుపరిపాలన అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు విజయవంతంగా అమలు అవుతున్నాయని అన్నారు. త్వరలో జరుగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకొరకు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, పార్టీ నాయకులు కొంతం అంజిరెడ్డి, మెట్టు నర్సింహరెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి, చిన్న నర్సింహులు గౌడ్, ఏర్ర రాజు, సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో చిరు అభిమాని ఔధార్యం



పాతకోట సాయిబాబాని సన్మానిస్తున్న డాక్టర్ శారద

**ఆమనగల్లు, మార్చి14, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసి మాన వత్వాన్ని చాటుకున్నాడు చిరు అభిమాని పాతకోట సాయికుమార్. సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానిగా పేరొందిన సాయిబాబా చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఇప్పటికే అనేక మార్లు రక్తదానం చేసిన రికార్డు పొందాడు. అదే స్ఫూర్తితో మరలా రక్తదానంతో అందరి మన్ననలను పొందాడు. వివరాలలోకి వెళితే...ఆమనగల్లు పట్టణం సాయినగర్ కాలనీకి చెందిన మేఘన అనారోగ్యానికి గురై పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్యులు మేఘనకు బ్లడ్ శాతం తక్కువైందని, వెంటనే రక్తం ఎక్కించాలని కుటుంబీకులకు తెలిపారు. బాధితురాలి కుటుంబీకుల ద్వారా విషయం తెలుసుకున్న సాయిబాబా రక్తగ్రూపు మేఘనతో సరితూగిన బ్లడ్ కావడంతో ఆమెకు బ్లడ్ ఇచ్చేందుకు వెంటనే ముందుకు వచ్చాడు. అనంతరం వైద్యుల సూచనల ప్రకారం సాయికుమార్ నుండి బ్లడ్ సేకరించి మేఘనకు అందించారు. కాగా చిరంజీవి అందిస్తున్న సేవల స్ఫూర్తితో ఇప్పటికే 50సార్లు రక్తదానం చేసినట్లు పాతకోట సాయికుమార్ తెలిపారు. ఆపదలో ఉన్న మహిళకు వెంటనే రక్తం అందించడం గొప్ప విషయమని పలువురులు కొనియాడగా, ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ శారద శాలువాతో సాయికుమార్‌ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వై. రమేశ్, ప్రకాష్, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## వంశీచంద్‌కు శ్రీరంగాపూర్‌లో ఘన స్వాగతం

**కొందుర్గు, మార్చి 14, (ప్రభాతవార్త) :** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి గురువారం మధ్యాహ్నం మండల పరిధిలోని శ్రీరంగాపూర్ చౌరస్తాకు రాగానే పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా మండల పరిధిలోని రాంచంద్రాపూర్, మహాదేవ్‌పూర్, బైరంపల్లి, ఉత్తరాశిపల్లి, ముట్పూరు, రేగడి చిల్కమర్రి, ఉమ్మెంత్యాల, లాలాపేట గ్రామాల్లో పర్యటించారు. అనంతరం చౌదరిగూడెం మండలంలో జరిగే బహిరంగ సభకు వెళ్లారు. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, ఆర్.కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, బొట్టు శ్రీను, మధురెడ్డి, నర్సింలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో మొక్కజొన్న, వరి పంటల పరిశీలన

**తలకొండపల్లి, మార్చి 14, (ప్రభాతవార్త) :** తిమ్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో మొక్కజొన్న వరి పంటలను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మొక్కజొన్నలో ముఖ్యంగా కత్తెరపురుగు గమనించడం జరిగిందని వీటి నివారణకు హిమామిక్టిన్ బెంజోయేట్ ఎకరాకు 100 గ్రాములు మరియు డెల్టామేత్రిన్ డెల్టా మెత్రిన్ ఎకరాకు 100 మిలియన్ చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష గ్రామ రైతులు పాల్గొన్నారు.






విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్,శ్రీనివాస్

## వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్‌కుమార్,శ్రీనివాస్**

**చేవెళ్ల,మార్చి 14 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల పరిధిలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు లేకుండా నడుస్తున్న మండల ఎంఈవో ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే మండల ఎంఈవో అక్బర్ పై సస్పెషన్ వేటు వేయాలని కోరారు. అలాగే వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం అడ్మిషన్లకు కక్కుర్తి పడి పేరెంట్స్‌కు అనేక మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకున్నారని, వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అడ్మిషన్‌కు ముందు చెప్పినటువంటి మూడు కిలోమీటర్ల పరిధి వరకు బస్సు ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ క్లాసులు ఇతర కల్చరర్ ఆక్టివిటీస్ ఇలాంటివి కూడా ప్రస్తుతం లేవని అన్నాఉ. అడ్మిషన్లకు ముందు అనేక మాయమాటలు చెప్పి పేరెంట్స్‌ను మోసం చేసినందుకు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ఎంఈవో వెంటనే స్పందించి పాఠశాలలను తనిఖీ చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.

## అక్రమంగా నిర్మించిన రేకులు షెడ్డుకు హైకోర్టు ఆదేశాలు

**బోడుప్పల్, మార్చి 14 ప్రభాతవార్త :** బోడుప్పల్ సర్వే నెం.150లో అక్రమంగా నిర్మించిన రేకులు షెడ్డును (సిందూర వైన్స్) కూల్చివేసి నాలుగు వారాలలో తమకు నివేదిక సమర్పించాలని తెలంగాణ హైకోర్టు బోడుప్పల్ మున్సిపల్ అధికారులను ఆదేశించింది. సంబంధిత అడిగికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా రేకుల షెడ్డును నిర్మించి వైన్స్ షాపును ఏర్పాటు చేశారని కూతుబషాహీ మజీద్ కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోర్టు పై ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ అనుమతి లేకుండా రేకులు షెడ్డు నిర్మాణం చేపట్టవద్దంటూ స్థానిక మున్సిపల్ అధికారులు గత జనవరి 10వ తేదిన సంబంధిత వ్యకులకు నోటీసులు జారీ చేశారు. నోటీసులను లెక్కచేయకుండా నిర్మాణం పూర్తిచేసి వైన్స్ షాపును ఏర్పాటు చేశారు. అక్కడ వైన్స్ షాప్ ఏర్పాటు చేయవద్దని చుట్టుప్రక్కల వారు అనేక ఫిర్యాదులు చేశారు. అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని హైకోర్టు పై ఆదేశాలు జారీ చేసింది.

## ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్**



పాఠశాలకు మైక్‌సెట్, పుస్తకాలను అందజేస్తున్న దాతలు, తదితరులు

**కొందుర్గు, మార్చి 14, (ప్రభాతవార్త) :** పదవ తరగతి పరీక్షలకు వెళ్తున్న విద్యార్థిని, విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కోరారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవంతో పాటు 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**గ్రంథాలయం ఏర్పాటు చేసిన దాతలు**

10వ తరగతి గదిలో దాతలు మేడిగ పెంటయ్య, పడకంటి శ్రీశైలం, ఇస్నాతి నవీన్, వీరభద్రప్ప, పెద్ది శ్రీనివాస్‌గుప్త, కందుకమల సుధాకర్‌గౌడ్‌లు కలిసి గ్రంథాలయంను ఏర్పాటు చేశారు. వారిని ఉపాధ్యాయ బృందం అభినందించి శాలువతో సన్మానించారు.

**మైక్ సెట్ అందజేసిన పూర్వపు విద్యార్థి కె.కృష్ణ**

పాఠశాలకు పూర్వపు విద్యార్థి అయిన కర్రె కృష్ణ విద్యార్థుల సౌకర్యార్థం మైక్ సెట్‌ను అందజేశారు. అతనిని పాఠశాల అధ్యాపక బృందం శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రంథాలయం ఏర్పాటు చేసిన మైక్ సెట్‌ను అందజేసిన దాతలకు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎ.పుష్పతో పాటు ఉపాధ్యాయులు బీఎంపీ రాజు, జనార్ధన్‌రెడ్డి, వసంతలక్ష్మి, వెంకటయ్య, అన్నపూర్ణ, యశోద, రేవతి, అనిత, రజజిత, పావని, బాబుచంద్, ఖలీల్ పాల్గొన్నారు.

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కేశంపేట, మార్చి 154(ప్రభాతవార్త):** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచందర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎంపి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి విజయం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు మండల పరిధిలోని సంగెం అల్వాల్ కేశంపేట్ వేములనర్వ ఇప్పలపల్లి పాపిరెడ్డి గూడ గ్రామాలలో భారీ ర్యాలీని నిర్వహించారు. గురువారం లేమామిడి ఎంపిటిసి దిద్దెల లక్ష్మమ్మ లక్ష్మయ్య బిఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శంకర్ మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్యాంసుందర్ రెడ్డి , మండలపార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్, పల్లెఆనంద్, శ్రీధర్ రెడ్డి భాస్కర్ గౌడ్, రావుల పెంటయ్య ముదిరాజ్ లాలమోని చంద్రయ్య ముదిరాజ్ నీల పాండు యారం భాస్కర్ రెడ్డి పర్వతాలు రాములు సమీర్‌కోరే రాజు జట్టూరి నరేందర్‌రెడ్డి వన్నాడ మనోహర్‌గౌడ్, సుందరయ్య శివర్ధన్‌రెడ్డి ఆంజనేయులు మరియు మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాలును శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభోత్సవ దృశ్యం

## మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

**చైర్మన్ కొండల్ రెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 14, ప్రభాత వార్త:** మున్సిపాల్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ 3 వ వార్డు యంనంపేట్‌లో దాదాపు 35 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవంతిని గురువారం చైర్మన్ శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్‌లో ప్రజల కనీస వసతులైన తాగునీరు, రోడ్లు, లైట్లు వంటి సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి. వేమన రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్, గొంగళ్ల మహేశ్ కురుమ, ఏఈ. నరేశ్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రీ కాశయ్య, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, సుర్వీ శ్రీనివాస్, బైర ఐలయ్య, సగ్గు రవీందర్, నరేందర్, యోగానంద, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరీరక్షణకు ప్లాస్టిక్‌ను విడనాడాలి



అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 14, ప్రభాత వార్త:** పర్యావరణ పరీరక్షణకు ప్లాస్టిక్ వాడాకానికి బదులు జూట్ బ్యాగులు వాడాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ ఆవరణలో గురువారం ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దుకాణాదారులు, వ్యాపారస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వ్యాపారస్తులు వందకు వందశాతం ప్లాస్టిక్‌కు బదులు జ్యూట్, పేపర్ బ్యాగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పర్యావరణ పరీరక్షణ మన అందరిపై ఉందని అన్నారు. మన మందరం ప్లాస్టిక్ వాడొద్దని మన నుండే మార్పు జరుగాలని అన్నారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ పి. వేమన రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వీ రవీందర్ గౌడ్, చింతల రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, ఎండీ. అక్రం అలీ, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, సామల బుచ్చిరెడ్డి, బి.ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

**పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్**



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వెంకటేష్ గుప్తా, ఏఈ పరమేశ్

**కడ్తాల్,మార్చి 14 ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రణాళికా ప్రకారం చదివి తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా అన్నారు. గురువారం కడ్తాల్ మండలం పరిధి ముద్విన్ గ్రామంలో విద్యాభారత్ మోడల్ స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి మిత్రులకు పాఠాలను బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, ఏఈ పరమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత 35 సంవత్సరాల నుండి తక్కువ ఫీజులతో విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్న విద్యాభారతి మోడల్ స్కూల్‌ను గంప వెంకటేష్ అభినందించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ఆంజనేయులు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్, సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, ఉమారాణి, మౌనిక, మమత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యం

**నందిగామ, మార్చ్ 14 (ప్రభాతవార్త) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నందిగామ మండలంలో జరిగిన కాంగ్రెస్ మోటార్ సైకిల్ ర్యాలీ సూపర్ సక్సెస్ అయింది. ఈ ప్రచారర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుదర్‌రెడ్డి మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌లు కాంగ్రెస్ ప్రచార రథంపై వచ్చారు. బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైన్యం సుమారు 1000 మందికిపైగా మోటార్‌సైకిల్‌ర్యాలీ నిర్వహించారు.బైక్‌ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి కొముకృష్ణ దేపల్లె కుమార్‌గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు మండల కాంగ్రెస్ ఇన్‌చార్జి జల్లెల్ల బాల్‌రెడ్డి కాంగ్రెస్ నేతలు పసుల బుచ్చయ్య తోటరాజగోపాల్ సి పాండురంగారెడ్డి కావాలి కృష్ణ తులసిరామ్‌నాయక్, బిజంగయ్య గౌడ్ అబ్దుల్‌గని చించోటి కృష్ణ టైలర్ కృష్ణ బి కృష్ణయాదవ్ తుమ్మల నరసింహులు యాదవ్, జ్ఞానేశ్వర్ పాండు పిట్టల రాములు తడకల జంగయ్య మహబూబ్ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల బైక్ ర్యాలీ

**కొత్తూర్, మార్చి 14, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భారీగా బైక్ ర్యాలీ. కొత్తూర్ మండలంలోని మక్తగూడ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి.హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యవేక్షణలో కాంగ్రెస్ పారీ ట ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ మక్తగూడ గ్రామం నుండి గూడూరు, మల్లాపూర్, కుమ్మరిగూడ, ఇన్ముల్‌నర్వ, జేపీ దర్గ మీదిగా కేశంపేట మండలంలోకి కొనసాగింది. ఈసందర్భంగా వారు మాట్లా్డుతూ.... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ కార్యకర్తలు సుమారుగా 1000బైక్‌లతో ర్యాలీ నిర్వహించి భారీ మెజార్టతో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు**

కొత్తూర్ మండలంలోని మక్తగూడ గ్రామం బీఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రీరాములుయాదవ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం తెచ్చుకున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



సురంగల్ గ్రామంలో కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవంలో యజ్ఞాలు, హోమాలు నిర్వహించిన గ్రామ పెద్దలు

## ఘనంగా కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

**మొయినాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో గత ఏడాది పెద్ద చెరువు కట్ట మీద పునర్నిర్మాణం చేపట్టిన కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం కన్నుల పండువగా జరుపుకున్నారు. ఆలయంలో యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు. గణపతికి పూజలు చేసి హోమం నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో మాజీ ఐటి శాఖ అధికారి రాములు, మాజీ సర్పంచ్ దంపతులు గడ్డం లావణ్య అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ అవుసుల లావణ్య భాస్కరాచారి, మాజీ వార్డు సభ్యులు నిర్దుల అనిత మహేందర్‌రెడ్డి, కందికొండ మల్లేష్ గౌడ్ దంపతులు, గుమ్మాళ్ల నర్సింహారెడ్డిలు కూర్చున్నారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్సికోత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ వార్డు సభ్యులు గడ్డం వెంకట్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు వార్షికోత్సవానికి సంబంధించిన ఆర్థిక వనరులను సమకూర్చి వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు.

## శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయంలో కేఎల్ఆర్ పూజలు



శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయంలో పూజలు చేస్తున్న కేఎల్ఆర్

**మహేశ్వరం,మార్చి 14 ప్రభాతవార్త :** వచ్చే వేసవిలో మహేశ్వరం నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాల్లో బోర్లు లేదా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. మహేశ్వరం పట్టణంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... శివపార్వతుల దయవల్ల ప్రజలందరూ సుఖసంతోశాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న కేఎల్ఆర్

**మహేశ్వరం, మార్చి 14 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహేశ్వరం గ్రామంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా బంగారుగళ్ల లాజరు, ఉపాధ్యక్షునిగా ఒగ్గు శంకర్, కోశాధికారిగా అల్లే భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులకు రుణపడి ఉంటాం

**మేడ్చల్, మార్చి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులకు రుణపడి ఉంటామని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నాడు, మున్సి పాలిటిలోని వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు రూ68 లక్షలు ప్రభుత్వం మంజూరి చేసిందని తెలిపాడు. అందుకు సహకరించినసీఎం, మంత్రితో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కంది, మార్చి 14, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయబడి ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ వ్యక్తి మృతి చెందిన సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 13న మండలంలోని మామిడిపల్లి నుంచి షంషు (41) ఫకీర్ నజీర్‌తో కలిసి మామిడిపల్లి నుంచి మండల కేంద్రమైన కంది వైపు కాలినడక వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొందన్నారు. ప్రమాదంలో గాయపడిన షంషును చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించి పరిస్థితి మిషమంగా ఉండటంతో హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించామన్నారు. ఉస్మానియాలో చికిత్స అందుకుంటూ గురువారం కానరాని లోకాలకు చేరిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## అంగన్‌వాడీ టీచర్‌కు ఘనంగా సన్మానం

**నారాయణఖేడ్, మార్చి 14 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా తెలంగాణ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి హుమన్ అవార్డుల 2024 కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్ అంగన్‌వాడీ 2 సెంటర్ టీచర్ జట్ల ఇందిరను రీజినల్ డైరెక్టరు మోతి,మెమెంటో అందజేసి ఘనంగా శాలువ, పూలమాలతో సన్మానించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సన్మానించిన వారిలో మెదక్ జిల్లా పీడీ బ్రాహ్మజీ, సంగారెడ్డి జిల్లా పీడీ లలితాకుమారి, సదాశివపేట సీడీపీఏ రేణక ఉన్నారు.

### రాఘవేంద్ర యూత్ అధ్యక్షునిగా లక్ష్మణ్

**చిన్నశంకరంపేట,మార్చి 14,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట గాంధీ నగర్ కాలనీ శ్రీ రాఘవేంద్ర యూత్ అధ్యక్షునిగా మాసాయిపేట లక్ష్మన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బండ్ల మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఉడుత గంగాధర్, కోశాధికారిగా కొల్కూరి నవదిప్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ముంద్రాతి వెంకటేష్, వడ్డే అనిల్ కుమార్, ప్రధాన సలహాదారులుగా బండ్ల జగన్, నాయిని,శివకుమార్, తుడుం నారాయణ,ఉడుత శేఖర్, నిద్రబోయిన అనిల్ కుమార్, మాసాయిపేట వెంకటరాములు, మేకల బాలు, ఎడ్ల వెంకటస్వామి, యూత్ సభ్యులు ప్రశాంత్, అజయ్, నవకాంత్,రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



ఎమ్మార్వో గౌతం కుమార్ ఆర్ఐరోజా రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వ భూమిని పరిశీలిస్తుండగా భూకబ్జా చేసిన కలగూరగంప ఆర్గానిక్ యూట్యూబర్ కళ్యాణ్ చక్రవర్తి వారిని భూతులు తిడుతుండగా అతని సతీమణి శ్రీదేవి అతన్ని కంట్రోల్ చేస్తున్న దృశ్యం

## కలగూరగంప యూట్యూబ్ చానల్ నిర్వాహకులపై భూకబ్జా కేసు నమోదు

**మొయినాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో మంగళవారం రెవెన్యూ సిబ్బందికి అందించిన మాచారం మేరకు ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందనే విషయా న్ని పరిశీలనకు వెళ్లిన ఎమ్మార్వో గౌతమ్‌కుమార్, ఆర్ఐ రోజా, మండల సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి విధులకు ఆటంకం కలిగిస్తూ దుర్భాషలాడిన కలగూరగంప యూట్యూబ్ చానల్ నిర్వాహకులపై మొయి నాబాద్ పోలీసులు గురువారం భూ కబ్జా కేసు నమోదు చేశారు. కలగూర గంపయూట్యూబ్ చానల్ నిర్వాహకుడు మేకల కళ్యాణ చక్రవర్తిపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ, రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం, దాడియత్నంకు సంబంధించిన సెక్షన్ల కింద కళ్యాణ చక్రవర్తి, శ్రీదేవి, వారి అనుచరులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

### వీరశైవలింగాయత్ లింగబలిజ కార్పోరేషన్‌పై హర్షం

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వీరశైవలిం గాయత్ లింగబలిజకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కోసం జీఓ అమలు చేయడం పట్ల ఎదులాబాద్ నాయకులు కంట్లం ఓంప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఘట్‌కేసర్‌లో ఆయన మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ లింగబలిజల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షదాయకమన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో లింగాయత్‌లకు తగిన న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, బీసీ సంక్షేమ, రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, సంఘం అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్‌లకు ఓం ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై సత్తిరెడ్డి హర్షం

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బొక్క సత్తిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా రెడ్డి కార్పొ రేషన్ కోసం ఎదురుచూస్తున్న రెడ్డిలకు ప్రభుత్వ నిర్ణయంతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. రెడ్డి సామాజిక వర్గంతో ఎంతోమంది పేద రైతులు ఉన్నారని వారికి కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి పథకాలను వర్తింప జేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, సహకరించిన మంత్రులకు సత్తిరెడ్డి కృతజ్ఞ తలు తెలియజేశారు.

### సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్,మార్చి 14ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కొడంగల్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం స్వగృహంలో కొడంగల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జూనియర్ కృష్ణంరాజు,అరబ్ రమేష్,రేవంత్ మిత్రమండలి కొడంగల్ ఇంచ్ఛ్ కమ్మరి సాయిలు,కాంగ్రెస్ నాయకులు అశోక్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర వ్వకంగా కలిసి పూలబొకేను అందించారు.

### జడ్పీ పాఠశాలకు రూ.50 లక్షలు మంజూరుపై హర్షం

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేయడంపై ఎంపిటిసి సభ్యురాలు కందుల సరళ కుమార్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి ఇటీవల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అవసరమైన సౌకర్యాలను తెలుసుకున్నారు. తరగతి గదుల కొరత ఉండటంతో విద్యాభోధనకు ఇబ్బందులు వస్తున్నాయని నిదులు మంజూరు చేయాలని ఎంపిటిసి సభ్యులు కందుల సరళకుమార్ కోరారు. ఈమేరకు జిల్లా మంత్రి డి.శ్రీధర్‌బాబుకు ప్రతిపాదన పంపించగా పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్‌డిఎఫ్) రూ.50 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఏలాంటి సమస్యలు వచ్చినా జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. పాఠశాలకు రూ.50 లక్షలు కేటాయించడం పట్ల ఆమె జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, సీపీఓలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యారంగ సమస్యలపై ఆర్ఎస్‌యూ పోరాటాలు

-సంఘం రాష్ట్రష అధ్యక్షులు భీమరాజు

**కొడంగల్,మార్చి 14ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సమస్యలపై ఆర్ఎస్‌యూ పోరాటాలు కొనసాగిస్తుందని ఆర్ఎస్‌యూ రాష్ట్ర అద్యక్షులు వీ.భీమరాజు తెలిపారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు 2012 నుంచి తెలంగాణా రాష్ట్రంలో ఎసీ ,ఎస్టీ,బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో జరగిన ఉద్యమాల్లో వేలమంది విద్యార్థులను సమీకరించి పోరాటం చేసినట్లు వివరించారు.భవిష్యత్తులో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎస్‌యూ విద్యార్ధి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను చైతన్యపరిచి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు.యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం జరిగే పోరాటాలకు ఆర్ఎస్‌యూ తోడుగా ఉంటుందన్నారు.రాష్ట్ర అధ్యక్షులుగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

**చిన్నశంకరంపేట,మార్చి 14,ప్రభాతవార్త:** పదవతరగతి వార్షి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా, పట్టణ తాజి మాజీ సర్పంచి రాజిరెడ్డి అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో పదవతరగతి విద్యార్థుల విడ్కోలు సమావేశం నిర్వహించగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలకు ఎక్కువగా సమయం లేదని ప్రణాళిక బద్దంగా చదివి మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు జిల్లాలో మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి జీవన్, పీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, హరి,బాబు, చంద్రం, నాగరాజు,ఇలియాస్,శ్రీనివాస్‌గౌడ్, ఉమాదేవి,జలజ,సునీత, బాలరాజ్, కిషన్‌తో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటివైద్యులు

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**కొడంగల్,మార్చి 14ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం లయన్స్‌క్లబ్ అఫ్ కొడంగల్ వారి అద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం విజయవంతమైంది.కంటి వైద్యులు డాక్టర్ హరినాథ్‌నెహ్రు నేతృత్వంలో నిర్వహించిన శిబిరంలో 80 మందికి కంటిపరీక్షలు నిర్వహించగా కంటిశుక్లాలు ఉన్న 40 మందికి ఐఓఎల్ అపరేషన్‌ల నిమిత్తం మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించినట్లు లయన్స్‌క్లబ్ సభ్యులు,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సేవా భావంతో కొనసాగుతున్న కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో ప్రతినెల ఉచిత కంటి చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు,కళ్ళ అద్దాలను అందించడం జరుగుతుందన్నారు.కంటి శుక్లాలు ఉన్న వారికి ఉచితంగా కంటి అపరేషన్‌లు నిర్వహించడం జరుతుందని తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు దాసప్పయాదవ్,కట్కం శివకుమార్‌గుప్త,లోకూర్తి జయతీరాచారి, మురారి వశిష్ట,శ్రీనివాస్‌గౌడ్,శ్రీనివాసాచారి,మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## 12 గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు రూ.27 లక్షల ఎంపి నిధులు మంజూరు



మంజూరు పత్రాలను అందుకుంటున్న బిజెపి నాయకులు

**కోహేడ, మార్చి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని 12 గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ తన ఎంపి నిధుల నుంచి రూ.27 లక్షలు మంజూరు చేయడంతో గురువారం ప్రొసీడింగ్ పత్రాలను మండల పార్టీ నాయకులకు అందజేశారు. పెద్దసముద్రాల వీరభద్రస్వామి టెంపుల్‌కు రూ. 5 లక్షలు, రజక సంఘం కమ్యూనిటీ హాల్‌కు రూ. 3 లక్షలు, శనిగరం మున్నూరుకాపు సంఘం కమ్యూనిటీ హాల్‌కు రూ.3లక్షలు, వింజపల్లి పెద్దమ్మగుడి కాంపౌండ్ వాల్‌కు రూ. 3లక్షలు, కోహేడ,ధర్మసాగర్‌పల్లి, తీగులకుంటపల్లి, కాచాపూర్, శనిగరం, తంగళ్లపల్లి, బస్వాపూర్, కూరెళ్ల వింజపల్లి, రాంచంద్రపూర్, వరుకోలు గ్రామాలకు 13 ఐమాస్ లైట్లకు మంజూరు పత్రాలు ఇచ్చారు. ఈ మేరకు మంజూరు పత్రాలను బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం తో కలిసి అ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అయాకల సంఘాల పెద్దలకు ప్రొసీడింగ్ కాఫీలను అందజేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సయ్యగౌడ్,జగన్‌యాదవ్, తిరుపతి, కిష్టారెడ్డి, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రమేష్, రాజు, రమేష్, రవి, కుమార్, చంద్రయ్య, చిన్న రవీందర్, తిరుపతి, అగయ్య, నాగరాజు, బాలరాజు, రాజు, రవి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం



సిఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మునిపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 16 కులాలకు కార్పోరేషన్‌ల ఏర్పాటుకు తెలంగాణ క్యాబినెట్ తీర్మానం చేయడం ఆనందంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ అన్నారు. 16 కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాట్లు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ చిత్ర పటాలకు గురువారం మండల పరిధిలోని ఖమ్మంపల్లి చౌరస్తాలో నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌కుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ టి సంగమేశ్వర్, నాయకులు నర్సింహాగౌడ్, కృష్ణ, రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాజు జ్ఞాపకార్థం ప్లేట్ల పంపిణీ

**కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త :** తిప్పారం గ్రామానికి చెందిన గడ్డం కొమురయ్య కొడుకు రాజు జ్ఞాపకార్థం కొమురయ్య మిత్రులు గురువారం అదే పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు అత్మకు శాంతి చేకురాలని కోరుతున్నమన్నారు. కార్యక్రమంలో ఈసాల నవీన్, రుద్రారం రాజు, తోంట సందీప్, గడ్డం కర్ణాకర్, ఈసాల శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్, ఈసాల కిషన్, రుద్రారం భాను, ఈసాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### గెలుపోటములు కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యం

**పటాన్‌చెరు,మార్చి 14,ప్రభాతవార్త:** ఆటలో గెలుపు,ఓటమిలను సమానంగా స్వీకరించాలని, ఎప్పుడూ ఓటమికి కుంగిపోవద్దని ప్రముఖ శిక్షకుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహిత నాగపురి రమేష్, ఉద్బోదించారు. గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ గస్టో-2024 పేరిట నిర్వహిస్తున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలను ఆయన గురువారం క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగపురి రమేష్ మాట్లాడుతూ ఐక్యత,క్రీడా స్ఫూర్తి, ధృడత్వం వంటి లక్షణాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయా పోటీలలోఅత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, క్రీడల యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించాలంటూ క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆయా వ్యక్తులు సమాజంలో ఎలా పనిచేయాలో నేర్చుకుంటారని చెప్పారు. అభ్యాసం చేసేటప్పుడు పోటీ పడేటప్పుడు రెండు సందర్భాలలో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరించారు. వినూత్న ఆలోచనలతో పాటు క్రీడల వల్ల ఒనగూరే బహుముఖ ప్రయోజనాలను వివరించారు. మానసిక ఉల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యతను సాభద్యక్షత వహించి గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీఎస్‌పీఎస్ఆర్ వర్మ వివరించారు. క్రీడల పట్ల ఉత్సాహం, నిబద్దతతో గస్టోలో పాల్గొంటున్న క్రీడాకారులను స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం నారాయణరావు చౌదరి అభినందించారు. ఈ మూడు రోజుల పోటీల గురించి స్పోర్ట్స్ మేనేజర్ వివరించారు. ఈ టోర్నమెంట్ క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్,బ్యాట్‌మింటన్,కబడ్డీ, త్రోబాల్, చెస్, బాస్కెట్‌బాల్, వంటి వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని దాదాపు 26 కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన జట్టు వివిధ పోటీలలో పాల్గొంటున్నాయి. ఈ పోటీలు శుక్రవారంతో ముగియనున్నాయి.



నర్సాపూర్ కోర్టులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి కె.అనిత, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు

## లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : అనిత

**నర్సాపూర్ ,మార్చి 14 .ప్రభాతవార్త:**

కక్షిదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నర్సాపూర్,జూనియర్ సివిల్‌జడ్జి ,న్యాయమూర్తి కె.అనిత అన్నారు.రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా న్యాయ అధికార సంస్థ సౌజన్యంతో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో ఈ నెల 16 న నర్సాపూర్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించుటకు గురువారం పోలీస్ అధికారులు, న్యాయవాదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి కె.అనిత మాట్లాడుతూ రాజీ చేయదగ్గ కేసులలో కక్షిదారుల ఇరువర్గాల మధ్య రాజీ కుదుర్చుకొని జాతీయ లోక్‌అదాలత్ ద్వార కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కక్షిదారులు లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈమేరకు పోలీస్ అధికారులు, సంబందిత శాఖల అదికారులు రాజీ చేయదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవడానికి శాఖ పరంగా సంపూర్ణ సహకారాన్ని అందించాలని న్యాయమూర్తి కె.అనిత సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి,లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ,లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి, నర్సాపూర్ ఎస్ఐ పుష్పరాజ్, కౌడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి,శివ్వంపేట ఎస్ఐ మైపాల్‌రెడ్డి ,ఎక్సైజ్ ఎస్ఐ అరుణ,కోర్టు సూపరిండెంట్, కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

-పీస్ కమిటి సమావేశంలో డిఎస్‌పి



పీస్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

**జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాబోయే రాంజన్ పండగ నేపథ్యంలో ప్రజలు పండగను అన్ని వర్గాల ప్రజలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ మత సమరస్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని పోలీసు ఠాణా ఆవరణలో పీస్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎస్‌పి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం మతసామరస్యాలకు నిలయంగా ఉందని, అందుకు ప్రతి ఒక్కరు అన్ని పండగను ప్రశాంతంగా సోదర బావంతో జరుపుకోవాలన్నారు. సమావేశంలో పట్టణ సిఐ ఆర్ రవి, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ముస్లిం మత్త పెద్దలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

### అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ల స్వాధీనం



ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న దృశ్యం

**కోహేడ, మార్చి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, కోహేడ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పాము శ్రీకాంత్(తంగళ్లపల్లి), సత్యనారాయణ(శనిగరం), పెర్యాల సాగర్‌రావు(కోహేడ) గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు 55 టన్నుల ఇసుకను డంప్ చేసినట్లుగా సమాచారం రావడంతో దాడి చేసి ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మండల పరిధిలోని తంగళ్లపల్లి శివారులో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

### పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఐ నాగరాజు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ నాగరాజు

**అమీన్‌పూర్, మార్చి14 ప్రభాతవార్త:** అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీన జరుపుకుంటారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఆసరా అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత అవగాహన అనే స్వచ్ఛంద సంస్థ పోస్టర్‌ను ఆవిష్కరించిన అమీన్‌పూర్ సీఐ నాగరాజు, ఎస్ఐ సోమేశ్వరి, అసరా సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ వంశీప్రియారెడ్డి ఉన్నారు.

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**సిద్దిపేట అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో మాజీ సర్పంచ్ బొలగం రవీందర్‌గౌడ్ మాతృమూర్తి మల్లవ్వ మరణించడంతో ఈ విషయం తెలు సుకున్న బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇంచార్జి కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వ కుంట్ల వంశీధర్‌రావు గురువారం బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట బలగం రాములుగౌడ్,నరసింహులుగౌడ్ తదితరుల ఉన్నారు.